2 RS 13

THREE YEAR B.A./B.Com./B.Sc./B.B.A. (CBCS) DEGREE EXAMINATION, APRIL/MAY 2022.

FIRST SEMESTER

Part I (B) Another Language —Telugu

PRACHENNA TELUGU KAVITHVAM

(w.e.f. 2020-2021 Admitted batch)

Time : Three hours Maximum : 75 marks

(No additional sheet will be supplied)

---

1. క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థ, తాత్పర్యము వ్రాయండి. (8)

(అ) బహుధన ధాన్య సంగ్రహము బాణశరాసన యోధ వీరసం

గ్రహము నిరంతరాంతరుదకంబులు ఘాసరసేంధనౌఘనం

గ్రహాము ననేక యంత్రములుఁ గల్గి యసాధ్యము లైద్విషద్భయా

వహులగుచుండ నొప్పనె భవత్పరిరక్ష్యములైన దుర్గముల్.

లేదా

(ఆ) సంగర రంగమందు నతిశౌర్యమునన్ రఘురాముతోడ మా

తంగ తురంగ సద్భటశతాంగ బలంబులఁ గూడి నీవు పో

రంగను నోపకిప్పుడు విరాధ ఖరాదుల పాటుఁ జూచియున్

దొంగిలి నన్నుఁదెచ్చితివి తుచ్ఛపుఁబల్కులు పల్కంబాడియే.

2. క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా రాయండి. (1 × 3 = 3)

(అ) జలజభవాంత మంతమును ..... సంహరించెదన్

లేదా

(ఆ) రాజగృహంబుకంటే ..... దగదట్టు చేయఁగన్

3. క్రింది వానిలో నాల్గింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. (4 × 3 = 12)

(అ) కృతము దలంచి ప్రాణము విడుతురనిన్

(ఆ) ఉప్పుఁబెట్టికవోలె వెఱచి పఱచె జముఁడు

(ఇ) శుభము లాదవు నాపదలడఁగున్

(ఈ) చచ్చిన బ్రతికిన సాఖ్యమచ్చటనె

(ఉ) ఆ క్షణము వచ్చెఁద్రిలోక భయంకరాకృతిన్

(ఊ) విడువు మడియాస రామభూమిభుని మీద.

4. ఈ క్రింది వానిలో నాల్గింటికి సంగ్రహ సమాధానాలు రాయండి. (4 × 3 = 12)

(అ) ఉద్యోగుల పట్ల రాజు వ్యవహరించవలసిన తీరును తెల్పండి

(ఆ) కోపంతో ఉన్న పరమేశ్వరుడిలో గణాధిపతులు ఏమని చెప్పారు

(ఇ) రాజ సేవకులు రాజసభలో ఎలా ప్రవర్తించాలి

(ఈ) పారిపోతున్న తన సైన్యాన్ని చూసి నరసింహరాజు చెప్పిన ధైర్యవచనము లేవి

(ఉ) రావణుడు సీత పై తనకు గల అనురాగాన్ని ఎలా వెల్లడించాడు

(ఊ) త్రిజట స్వప్న వత్తాంతాన్ని తెల్పండి.

5. ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

(i) (అ) నారదుడు ధర్మరాజుకు చెప్పిన రాజనీతిని సంగ్రహంగా తెల్పండి. (8)

లేదా

(ఆ) దక్షయజ్ఞం పాఠ్యభాగ కథను వివరించండి.

(ii) (అ) ధౌమ్యుడు పాండవులకు చేసిన ధర్మోపదేశాన్ని వివరించండి. (8)

లేదా

(ఆ) పలనాటి యుద్ధంలో బాలచంద్రుని యుద్ధకౌశలాన్ని వర్ణించండి.

(iii) (అ) సీతారావణ సంవాదాన్ని సంగ్రహంగా రాయండి. (8)

లేదా

(ఆ) శబ్దాలంకారాలను రెండింటిని లక్ష్యలక్షణ పూర్వకంగా వివరించండి.

6. (అ) ఈ క్రింది వానిలో నాల్గింటిని విడదీసి, సంధి పేరు రాయండి? (4 × 1 = 4)

(i) చేయఁగాదు

(ii) సద్ధర్మము

(iii) ఒండొరులు

(iv) ఎచ్చోట

(v) తన్నియోగము

(vi) కట్టెదురు.

(ఆ) ఈ క్రింది వానిలో నాల్గింటిని విగ్రహ వాక్యాలు రాసి సమాస నామాలు రాయండి? (4 × 1 = 4)

(i) చతుర్భుజములు

(ii) ధరాజనులు

(iii) ధర్మమార్గము

(iv) ధర్మధర్మములు

(v) సమచిత్తుడు

(vi) అతిరభసము.

(ఇ) క్రింది అలంకారాలలో ఒక దానికి లక్ష్యలక్షణ సమన్వయం చేయండి. (1 × 4 = 4)

(i) ఉపమాలంకారము

(ii) అర్థాంతరన్యాసాలంకారము

(iii) వృత్యనుప్రాసాలంకారము

(ఈ) క్రింది పద్య పాదాలతో ఒక దానికి గణవిభజన చేసి, యతిని గుర్తించి అది ఏ పద్యపాదమో తెల్పండి. (1 × 4 = 4)

(i) ఎండకు వానకోర్చి తనయిల్ల ప్రవాసపుఁజోటు నాక యా

(ii) రామ భూపాలుఁడాది నారాయణుండు.